క్లుప్తంగా

ఎన్నికల నియమావళిని పాటించాలి



విగ్రహానికి ముసుగు కప్పుతున్న అధికారులు

నాగారం : ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమావళిని తప్పనిసరిగా పాటించాలని స్థానిక తహసీల్దార్ వి.బ్రహ్మయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో నాగారం గ్రామ మాజీ సర్పంచ్, స్వాతంత్ర్య సమర యోధుడు గుంట్లకండ్ల పిచ్చిరెడ్డి విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని పోలీసుల సహకారంతో నిలిపివేశారు. ప్రతి ఒక్కరు ఎన్నిక కోడ్‌ను ఉల్లంగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయనతో పాటు ఎంపీడీవో శోభారాణి, ఎస్‌ఐ సైదులు తదితరులు పాల్గొన్నారు.

హ్యాట్రిక్ విజయం అందించాలి



మద్దిరాలలో మాట్లాడుతున్న ఎస్‌ఏ.రజాక్

మద్దిరాల : ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌ను అత్యధిక మెజార్టీతో హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని రైతుబంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ ఎస్‌ఏ.రజాక్ అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్ని మాట్లాడారు. ఈనెల 29న తిరుమలగిరి మండల కేంద్రంలో నిర్వహించే కేసీఆర్ బహిరంగ సభలో పాల్గొన్ని విజయవంతం చేయాలని అన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బెజ్జంకి శ్రీరాంరెడ్డి, సర్పంచ్‌లఫోరం మండల అధ్యక్షుడు కుందూరు విష్ణువర్ధన్‌రెడ్డి, జిల్లా రైతు బంధు సభ్యులు మల్లు కపోత్తంరెడ్డి, రావుల వెంకన్న, వడ్డాణం మధుసుదన్, సూరినేని తిరుమల్ రావు,తీగల వెంకన్న,జిలకర్ర చంద్రమౌళి,మల్యాల నర్సయ్య,మల్లు ఉపేందర్‌రెడ్డి,నాగరాజు,సతీష్,తదితరులు పాల్గొన్నారు.

పాలస్తీనాపై ఇజ్రాయెల్ యుద్ధాన్ని ఆపాలి



కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న ప్రజా సంఘాల నాయకులు

సూర్యాపేటటౌన్ : హమాస్ దాడిని బూచిగా చూపి ఇజ్రాయెల్ పాలస్తీనాపై చేసే యుద్ధాన్ని వెంటనే ఆపేయాలని డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు రేపాక లింగయ్య డిమాండ్ చేశారు. బుధవారం రాత్రి జిల్లా కేంద్రంలో ప్రజా సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హమాస్ లక్ష్యంగా ఇజ్రాయెల్ జరిపే దాడులలో చిన్న పిల్లలు, అమాయక ప్రజలు బలవుతున్నారన్నారు. ఐక్య రాజ్యసమితి కలుగజేసుకొని శాంతిని పునరుద్ధరించాలన్నారు. 1948లో యూఎన్‌వో నిర్ణయించిన సరిహద్దులను ఇజ్రాయెల్ గౌరవించి దురాక్రమణకు పాల్పడరాదన్నారు. కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు మాధవరెడ్డి, నారబోయిన వెంకట్, బుద్ధ సత్యనారాయణ, చామకూరి నర్సయ్య, నాగేందర్, కోట గోపి, కరీం, కోటయ్య, కిరణ్, నాగరాజు, సందీప్, వీరన్న, క్రాంతికుమార్, వెంకటయ్య, వెంకన్న, సిద్దిఖ్‌పాషా పాల్గొన్నారు.

ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేయాలి

మునగాల : అసెంబ్లీ ఎన్నికల్లో కోదాడ నియోజకవర్గం నుంచి పోటీ చేసే పార్టీల నాయకులు వారివారి పార్టీల మేనిఫెస్టోతో పాటు లోకల్ ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేయాలని సామాజిక ఉద్యమకారుడు డా.వేమూరి సత్యనారాయణ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కోదాడ నియోజకవర్గంలో ప్రధాన సమస్యలతో పాటు ప్రజలు కోరుకుంటున్న అభివృద్ధి, ఉద్యోగ, ఉపాధి, సామాన్య మధ్య తరగతి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా లోకల్ ఎన్నికల మేనిఫెస్టోను ప్రకటించి ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ఆయా పనులకు మొదటి ప్రాధాన్యం కల్పించేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు.

27న అశ్రుస్వరం కావ్యం ఆవిష్కరణ

భానుపురి (సూర్యాపేట) : సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బాలాజీ బాంకెట్ హాల్‌లో ఈ నెల 27న సాయంత్రం 6 గంటలకు అశ్రుస్వరం కావ్యం ఆవిష్కరణ జరగనుదని రచయిత పెదిరెడ్డి గణేష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యఅతిథిగా రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుటకండ్ల జగదీశ్‌రెడ్డి హాజరై ఈ కావ్యాన్ని ఆవిష్కరించనున్నారని, ప్రత్యేక ఆహ్వానితురుగా సుధాబ్యాంక్ చైర్మన్ మీలా మహదేవ్, సూర్యాపేట జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఇమ్మడి సోమనర్సయ్య, రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్‌తో పాటు కవులు కళాకారులు పాల్గొననున్నారని తెలిపారు.

హరితహారానికి ముమ్మర ఏర్పాట్లు



కొమ్మాల నర్సరీలో కవర్లలో మట్టి నింపుతున్న కూలీలు

- 8వ విడత కార్యక్రమానికి 1.70లక్షల మొక్కలు సిద్ధం చేస్తున్న సిబ్బంది
- మండల వ్యాప్తంగా కొనసాగుతున్న కవర్లలో మట్టి నింపే పనులు

అర్వపల్లి: 8వ విడత హరితహారానికి అవసరమయ్యే మొక్కలను సిద్ధం చేసేందుకు అధికారులు పనులు ప్రారంభించారు. ఇందులో భాగంగా ప్లాస్టిక్ కవర్లలో మట్టి నింపే పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా ఈ పనులు చేస్తున్నారు. జూన్ వరకు ఈ మొక్కలు సిద్ధం కానున్నాయి.

మండలంలో 1.70లక్షల మొక్కల పెంపకం

హరితహారం కార్యక్రమంలో భాగంగా జాజిరెడ్డిగూడెం మండలంలో 1.70లక్షల మొక్కలు పెంచాలని ఉపాధిహామీ పథకం అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. మండలంలో 17 గ్రామపంచాయతీలు ఉండగా ఒక్కో గ్రామపంచాయతీకి 10వేల చొప్పున మొక్కలు పెంచనున్నారు. ఇందులో భాగంగా ఇప్పటికే నర్సరీల్లో కూలీలతో కవర్లలో మట్టి నింపిస్తున్నారు. ఇది పూర్తయ్యాక విత్తనాలు నాటి మొక్కలు పెంచనున్నారు. ఈ పనుల్లో ఉపాధిహామీ అధికారులు నిమగ్నమయ్యారు. ప్రతిరోజు ఫీల్డ్ అసిస్టెంట్ నుంచి ఏపీఓ వరకు మొక్కలు పెంచే పనులు పర్యవేక్షిస్తున్నారు.

అన్ని రకాల మొక్కలు పెంచాలి

రైతులకు ఉపయోగపడే అన్ని రకాల మొక్కలు నర్సరీల్లో పెంచాలి. నీడ, పండ్లు, పూల మొక్కలను పెంచి ప్రజలకు అందించాలి. నాణ్యమైన విత్తనాలు తెచ్చి నాటాలి. మొక్కలు ఎండిపోకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.

– మచ్చ నర్సయ్య, రైతు సంఘం నాయకుడు

మట్టి నింపే పనులు జరుగుతున్నాయి



8వ విడత హరితహారంలో భాగంగా మండలంలో 17 నర్సరీల ద్వారా 1.70లక్షల మొక్కలు పెంచాలని నిర్ణయించాం. ఇందుకోసం అన్ని నర్సరీల్లో ప్లాస్టిక్ కవర్లలో మట్టి నింపే పనులు జరుగుతున్నాయి. ఒక్కో గ్రామపంచాయతీకి 10వేల చొప్పున మొక్కలు పెంచనున్నాం.

– ఉపేందర్, ఏపీఓ, ఉపాధిహామీ పథకం

బీజేపీతోనే అభివృద్ధి సాధ్యం



పార్టీ కండువా కప్పి బీజేపీలోకి ఆహ్వానిస్తున్న సంకినేని వెంకటేశ్వరరావు

దురాజ్‌పల్లి (సూర్యాపేట) : తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, సూర్యాపేట నియోజకవర్గ అభ్యర్థి సంకినేని వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని పలు వార్డులకు చెందిని బీఆర్‌ఎస్, కాంగ్రెస్ కార్యకర్తలు బీజేపీలో చేరిన సందర్భంగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. రాష్ట్రంలో బీఆర్‌ఎస్, కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మె పరిస్థితి లేదన్నారు. సూర్యాపేట నియోజకవర్గ ప్రజల చిరకాల కోరిక అయిన హైదరాబాద్– విజయవాడ ఎరైల్వే లైన్‌ను ఆమోదించడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని, జిల్లాలో నిరుద్యోగ సమస్య ఎక్కువగా ఉన్నందున యువతకు ఉద్యోగాలు ఉపాధి కల్పన కోసం జిల్లాలో ఐటీ హబ్‌లు, పరిశ్రమలను తీసుకువచ్చి లక్ష మందికి ఉపాధి కల్పించబోతున్నామన్నారు. పార్టీలో చేరిన వారిలో కుంచం రామారావు, శివరాత్రి సురేష్, బొంత శివ, కోడి సతీష్ రాజు, నాంపల్లి దీపక్, బొంత ఉదయ్, కుచం విజయ్, దేవాల శ్రీను, గుంజ చిన్న, రాజు గోగుల ప్రవీణ్, జానీ పాషా తదితరులు ఉన్నారు

కబడ్డీ పోటీలు ప్రారంభం

చిలుకూరు : దసరా పండుగ సందర్భంగా మండలంలోని బేతవోలు గ్రామంలో న్యూ నెమ్మాది గురవయ్య మెమోరియల్ యూత్ ఆధ్వర్యంలో అయిదు రోజుల పాటు నిర్వహించే ఆల్ ఇండియా ఇన్విటేషన్ కబడ్డీ పోటీలను బుధవారం సర్పంచ్ వట్టికూటి చంద్రకళ నాగయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడలను శాంతియుతంగా నిర్వహించుకోవాలని సూచించారు. గురువారం ఆల్ ఇండియా ఇన్విటేషన్ టీమ్‌ల కబడ్డీ పోటీలు ముమ్మరంగా జరుగుతాయని క్రీడాకారులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని క్రీడల నిర్వాహకులు కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బజ్జూరి వెంకట్‌రెడ్డి, ఉప సర్పంచ్ బిట్టు అంతయ్య, ఎంపీటీసీలు నెమ్మాది సైదాబాబు, వట్టికూటి ధనమూర్తి, యూత్ అధ్యక్షుడు నెమ్మాది నాగరాజు, కార్యదర్శి నెమ్మాది రాంబాబు, గేమ్స్ కార్యదర్శి నెమ్మాది డానియేలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిక

భానుపురి (సూర్యాపేట) : ఆత్మకూర్ (ఎస్) మండలం ఏపూరి గ్రామానికి చెందిన అవిరే వెంకన్న, యాసారపు రవి ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ పార్టీ చెందిన సుమారు 100మంది కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మంత్రి దత్తత గ్రామం ఏపూరిలో చేసింది ఏమి లేకనే కాంగ్రెస్ పార్టీకి ఆకర్షతులై యువకులు పార్టీలో చేరడం అభినందనీయం అన్నారు. పార్టీ అధికారంలోకి రాగానే ఏపూరును అభివృద్ధి చేస్తామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గట్టు శ్రీనివాస్, నంద్యాల నరేష్ రెడ్డి, స్వామి నాయుడు, చిన్న,అరవింద్ రెడ్డి, విజయ్,కొమ్ము సైదులు, ఎరుకల మధుసూదన్, జి.మహేష్, శ్రీకాంత్, రవి, నాగరాజు, నవీన్ పాల్గొన్నారు.

దివ్యాంగులకు ఆర్థికసాయం

నేరేడుచర్ల : దివ్యాంగులు మొక్కవోని ధైర్యంతో ముందుకు సాగాలని చలసాని ఫౌండేషన్ అధినేత చలసాని రాజీవ్ అన్నారు. బుధవారం మండలంలోని దిర్శించర్లలో దివ్యాంగ దంపతులు కోట కరుణాకర్ శైలజకు ఐజేయూ జాతీయ కౌన్సిల్ సభ్యుడు చలసాని శ్రీనివాసరావుతో కలిసి రూ.20 వేల ఆర్థికసాయం అందజేశారు.

‘జన గర్జన’ను విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

నూతనకల్ : సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఈ నెల 27న బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించే జన గర్జన సభను విజయవంతం చేయాలని ఆ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి కాప రవికుమార్ కోరారు. బుధవారం మండల కేంద్రంలో బీజేపీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం పూర్తిగా ప్రజావ్యతిరేకతను ఎదుర్కొంటుందని ప్రజల సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. తుంగతుర్తి నియోజకవర్గంలో అధికార పార్టీ నాయకులు ఇసుక, భూమాఫియా వలన ఎంతో మందికి నష్టం వాటిల్లిందన్నారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పాల్గొనే జన గర్జన సభకు నియోజకవర్గ నుంచి ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్ష, కార్యదర్శులు మద్ది సంజీవరెడ్డి, బొల్క కొమరయ్య, మాతంగి వెంకన్న, వెంకటేశ్వర్లు, వీరన్న, ముత్తయ్య పాల్గొన్నారు.

నేటి నుంచి అక్షర ఎన్‌ఎంఎంఎస్ ఉచిత ఆన్‌లైన్ కోచింగ్



మాట్లాడుతున్న యాస రాంకుమార్‌రెడ్డి

సూర్యాపేటటౌన్ : అక్షర ఫౌండేషన్ సూర్యాపేట ఆధ్వర్యంలో సుధాకర్ పీవీసీ పైప్స్ సౌజన్యంతో కేంద్ర మానవ వనరుల శాఖ నిర్వహించే నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్ టెస్ట్‌కు ఉచిత ఆన్‌లైన్ కోచింగ్‌ను ఈ నెల 26నుంచి ప్రారంభిస్తున్నట్టు అక్షర ఫౌండేషన్ చైర్మన్ యాస రాంకుమార్ రెడ్డి తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కోచింగ్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఎస్‌సీఈఆర్‌టీ స్టేట్ రీసోర్స్ పర్సన్ అధ్యాపకులచే మెంటల్ ఎబిలిటి, మ్యాథ్స్, ఫిజిక్స్, బయో సైన్స్, సోషల్ అంశాలపై ప్రతి రోజూ 5గంటల పాటు కోచింగ్ అందజేస్తున్నామని తెలిపారు. ఈ స్కాలర్‌సిప్‌లో సెలెక్ట్ అయిన విద్యార్థులకు రూ.48వేలు కేంద్ర ప్రభుత్వం అందజేస్తుందన్నారు. ప్రతి రోజు ఆన్‌లైన్ ద్వారా ప్రాక్టీస్, మోడల్ టెస్టులు నిర్వహిస్తున్నామని, పూర్తి వివరాలకు సెల్: 9573263625 నంబర్‌ను సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో ఉప్పు నాగయ్య, పాల్వాయి వెంకన్న, బత్తుల ఉపేందర్, దామోదర్ రెడ్డి, చొల్లేటి ఉపేంద్రాచారి, నాని, ఎస్‌కె.బాష, యాస శృతి తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



తిమ్మాపురం పాఠశాలలో ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

అర్వపల్లి: జాజిరెడ్డిగూడెం మండలం తిమ్మాపురం జెడ్పీహెచ్‌ఎస్‌లో బుధవారం పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. పాఠశాలకు చెందిన 1985–1990 ఆరో తరగతి నుంచి పదో తరగతి వరకు చదువుకున్న పూర్వ విద్యార్థులు 38ఏళ్ల తర్వాత అందరూ ఒకే వేదిక మీద కలుసుకున్నారు. ఈ సందర్భంగా చిన్ననాటి జ్ఞాపకాలు నెమరువేసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులు కొణతం శ్రీనివాస్‌రెడ్డి, స్వరాజ్యం, భాగ్యలక్ష్మిలను సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మారం వెంకటరెడ్డి, పోరండ్ల శ్రీనివాస్, కర్ర వెంకట్‌రెడ్డి, కక్కిరేణి పాండు, దల్వాయి వెంకట్‌రావు, వెంకట్‌నారాయణ, లింగయ్య, రామోజీ, వెంకట్, వెంకన్న, విడెం మురళి, రామచంద్రు, విజయ, కిషన్, కీమా, నందయ్య, వెంకన్న, శ్రీనివాస్, నాగరాజు, దేవరకొండ విజయ, పూర్ణయ్య, ఈగ శ్రీనివాస్, పెదశ్రీనివాస్‌రెడ్డి, పటేల్ వెంకట్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీ విజిల్ యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలి



సీ విజిల్ యాప్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డి, అధికారులు

హుజూర్‌నగర్ : సీ విజిల్ యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలని రిటర్నింగ్ అధికారి, ఆర్డీఓ జగదీశ్వర్ రెడ్డి అన్నారు. బుధవారం హుజూర్‌నగర్‌లోని కార్యాలయంలో సీ విజిల్ యాప్‌కు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘిస్తే సీ విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఫిర్యాదు చేస్తే 100 నిమిషాలలోపు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ నాగార్జునరెడ్డి, ఎంపీడీఓ శాతకుమారి, ఎంఈఓ సైదానాయక్ పాల్గొన్నారు.

ఎన్నికల విధులు, నిర్వాహణపై నేడు సమావేశం

హుజూర్‌నగర్‌లోని స్వర్ణవేదిక ఫంక్షన్ హాల్‌లో గురువారం ఎన్నికల విధులు, నిర్వాహణపై ఎన్నికల సిబ్బందితో సమావేశం నిర్వహిస్తున్నట్లు రిటర్నింగ్ ఆఫీసర్, ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డి చెప్పారు. సమావేశానికి జిల్లా కలెక్టర్ వెంకట్రావ్ ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని తెలిపారు. ఎన్నికల విధుల్లో ఉన్న అధికారులు, సిబ్బంది సకాలంలో హాజరు కావాలని ఆయన కోరారు.

కనుల పండువగా దుర్గామాత శోభాయాత్ర

భానుపురి (సూర్యాపేట) : పట్టణంలోని విద్యానగర్ 45వ వార్డు పాత నవతా ట్రాన్స్‌పోర్ట్ గ్రౌండ్ నందు నెలకొల్పిన దుర్గామాత విగ్రహం వద్ద దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు మహిళల సహకారంతో ఎంతో ఘనంగా నిర్వహించినట్లు వార్డు కౌన్సిలర్, బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా నాయకులు గండూరి పావని కృపాకర్ తెలిపారు. బుధవారం నిర్వహించిన శోభాయాత్రలో ఆయన మాట్లాడుతూ దుర్గామాత ఉత్సవాలు, బతుకమ్మ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల సునీత జగదీష్ రెడ్డి దంపతులకు ధన్యవాదములు తెలిపారు. మహిళల సహకారంతో సద్దు బతుకమ్మ వేడుకలు వార్డులో అత్యంత వైభవంగా నిర్వహించామని, పాల్గొని విజయవంతం చేసిన మహిళలకు ధన్యవాదములు తెలిపారు. కార్యక్రమంలో రాచకొండ శ్రీనివాస్, వెంపటి నాగరాజు, మిర్యాల వెంకటేశ్వర్లు, మిర్యాల శివకుమార్, పోకల శ్రీను, మిర్యాల కవిత పాల్గొన్నారు.

భానుపురి (సూర్యాపేట) : పట్టణంలోని విద్యానగర్ 45వ వార్డు పాత నవతా ట్రాన్స్‌పోర్ట్ గ్రౌండ్ నందు నెలకొల్పిన దుర్గామాత విగ్రహం వద్ద దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు మహిళల సహకారంతో ఎంతో ఘనంగా నిర్వహించినట్లు వార్డు కౌన్సిలర్, బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా నాయకులు గండూరి పావని కృపాకర్ తెలిపారు. బుధవారం నిర్వహించిన శోభాయాత్రలో ఆయన మాట్లాడుతూ దుర్గామాత ఉత్సవాలు, బతుకమ్మ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల సునీత జగదీష్ రెడ్డి దంపతులకు ధన్యవాదములు



దుర్గామాత పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే కిశోర్



శోభాయాత్రలో ట్రాక్టర్ నడుపుతున్న ఎమ్మెల్యే

తెలిపారు. మహిళల సహకారంతో సద్దు బతుకమ్మ వేడుకలు వార్డులో అత్యంత వైభవంగా నిర్వహించామని, పాల్గొని విజయవంతం చేసిన మహిళలకు ధన్యవాదములు తెలిపారు. కార్యక్రమంలో రాచకొండ శ్రీనివాస్, వెంపటి నాగరాజు, మిర్యాల వెంకటేశ్వర్లు, మిర్యాల శివకుమార్, పోకల శ్రీను, మిర్యాల కవిత పాల్గొన్నారు.

అర్వపల్లి: దేవీ శరన్నవరాత్రోత్సవాలు ముగియడంతో బుధవారం రాత్రి అర్వపల్లి, జాజిరెడ్డిగూడెంలలో దుర్గాదేవి విగ్రహాల నిమజ్జన శోభాయాత్రను కనులపండువగా నిర్వహించారు. అర్వపల్లిలో కొమరంభీం యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహాన్ని స్థానిక మెయిన్‌రోడ్డులో ఊరేగించి గ్రామ శివారులోని చెరువులో నిమజ్జనం చేశారు. అదేవిధంగా జాజిరెడ్డిగూడెంలో శోభాయాత్ర వైభవంగా సాగింది.

తిరుమలగిరి: దేవీ శరన్నవరాత్రులను పురస్కరించుకుని బుధవారం అమ్మవారి శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ దుర్గామాత వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోలాటాలు, డప్పుచప్పుళ్లతో స్థానిక తెలంగాణ చౌరస్తా వరకు శోభాయాత్ర సాగించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు^స రఘునందన్ రెడ్డి,మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్, తిరుమని యాదగిరి,కందుకూరి లక్ష్మయ్య, బత్తుల శ్రీను, ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి: దేవీ శరన్నవరాత్రులను పురస్కరించుకుని బుధవారం అమ్మవారి శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ దుర్గామాత వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోలాటాలు, డప్పుచప్పుళ్లతో స్థానిక తెలంగాణ చౌరస్తా వరకు శోభాయాత్ర సాగించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు^స రఘునందన్ రెడ్డి,మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్, తిరుమని యాదగిరి,కందుకూరి లక్ష్మయ్య, బత్తుల శ్రీను, ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



అర్వపల్లిలో దర్గామాత శోభాయాత్ర నిర్వహిస్తున్న భక్తులు



జాజిరెడ్డిగూడెంలో ..

బీఆర్‌ఎస్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలి

- ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

నాగారం : నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసిన బీఆర్‌ఎస్ పార్టీని ప్రజలు ఆదరించి మూడోసారి గెలిపించాలని ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని నర్సింహులగూడెం, పేరబోయినగూడెం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించి మాట్లాడారు. గత పాలకుల నిర్లక్ష్యంతో నియోజకవర్గం అభివవృద్ధికి నోచుకోలేదని అన్నారు. రాష్ట్రంలో ముచ్చటగా మూడోసారి సీఎం కేసీఆర్‌ను ముఖ్యమంత్రిని చేయాలని పిలుపునిచ్చారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో పాటు ఎన్నిక మేనిఫెస్టోలో ప్రకటించి పథకాలను అమలు చేసి ప్రజలకు మేలు చేసేందుకు సీఎం కేసీఆర్ సిద్ధంగా ఉన్నారని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా ప్రజలకు రెండు పంటలకు నీరందిస్తున్నామని, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా దళితబంధు, ఆసరా, కల్యాణలక్ష్మి, షాదీముబారక్, రైతురుణమాఫీ, మిషన్ కాకతీయ, భగీరథ, రైతుబంధు, రైతుబీమ లాంటి అనేక సంక్షేమ పథకాలు ప్రవేపెట్టిన ఘనత బీఆర్‌ఎస్‌దే అన్నారు. తుంగతుర్తి నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ పార్టీ చేసిన అభివృద్ధిని చూసి ప్రజలు ఆదరించి మూడోసారి కారు గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం ఆంజనేస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఎన్నిక ప్రచారంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కూరం మణివెంకన్న, రైతు బంధు సమితీ మండల కోఆర్డినేటర్ గుండగాని అంబయ్యగౌడ్, బీఆర్‌ఎస్‌పార్టీ మండల అధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, గుంటకండ్ల ముకుందారెడ్డి, సర్పంచ్ తీగుళ్ల స్వరూప ప్రశాంత్, తరాలపెద్దమ్మ, దోమల బాలమల్లు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు నిరసన సెగ

మండల పరిధిలోని పేరబోయినగూడెం గ్రామంలో బుధవారం ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న క్రమంలో గ్రామస్తులు కొంతమంది ఎమ్మెల్యేతో వాగ్వాదానికి దిగారు. ఇసుక లారీలతో తమ గ్రామానికి వచ్చే రహదారి పూర్తిగా గుంతల మయంగా మారి రాకపోకలు సాగించడానికి ఇబ్బందులు పడుతున్నామని, రోడ్డును బాగు చేయాలని కోరారు. దీంతో ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ స్పందించి పూర్తిస్థాయిలో రోడ్డును బాగు చేయిస్తానని, నూతన రోడ్డు మంజూరైందని తెలపడంతో వారు శాంతించారు.

బీఆర్‌ఎస్ నుంచి సస్పెన్షన్

అర్వపల్లి: మండల పరిధిలోని కొమ్మాల గ్రామంలో గ్రామపంచాయతీ 2వ వార్డు సభ్యురాలు వల్లపు రామక్క, వల్లపు వెంకన్న, శ్రీను బీఆర్‌ఎస్ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతుండటంతో వారిని పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు కుక్కడపు సైదులు బుధవారం తెలిపారు. .

మొదలైన చలి



చలి కాచుకుంటున్న ప్రయాణికులు

అర్వపల్లి: చలితో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. రెండు, మూడు రోజుల నుంచి ఒక్కసారిగా చలి పెరిగింది. పగటి వేలలో ఎండలు మండిపోతుండగా సాయంత్రం నుంచి చలి మొదలవుతుంది. రాత్రి అయితే చలి తీవ్రమవుతుంది. ఒక్కసారిగా ఉష్ణోగ్రతలు పడిపోవడంతో చలిపెరిగింది. ఉత్తర దిశ నుంచి రాష్ట్రం వైపు గాలులు వీస్తుండటంతో వాతావరణంలో మార్పులు చోటు చేసుకున్నట్లు అధికారులు చెబుతున్నారు. చలిపెరగడంతో ప్రయాణికులు, చిరు వ్యాపారులు చలి మంటలు వేసుకుంటున్నారు.

జయప్రదం చేయాలి

మునగాల : సూర్యాపేటలో ఈనెల 27న హోంమంత్రి అమిత్ షా పాల్గొననున్న ‘ప్రజాగర్జన’సభను విజయవంతం చేయాలని బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి రెణబోతు శ్రీనివాసరారెడ్డి కోరారు. బుధవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు వీరబాబు, దాసరి మధు, గోపి పాల్గొన్నారు.

పాపయ్య మృతికి సంతాపం

పెన్‌పహాడ్: మండల పరిధిలోని నాగులపహాడ్ గ్రామానికి చెందిన పాలకూరి పాపయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. బుధవారం మృతుని కుటుంబాన్ని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

కాంగ్రెస్ గెలుపునకు కృషిచేయాలి



మునగాల : జెడ్పీటీసీ ప్రమీల, పార్టీ ముఖ్య నాయకులతో మాజీ ఎమ్మెల్యే పద్మావతి

మునగాల : అసెంబ్లీ ఎన్నికల్లో కోదాడ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపునకు పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషిచేయాలని కాంగ్రెస్ కోదాడ ఎమ్మెల్యే అభ్యర్థి నలమాద పద్మావతి కోరారు. మండల కేంద్రంలో ఇటీవల బీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన జెడ్పీటీసీ నల్లపాటి ప్రమీల – శ్రీనివాస్ దంపతులను వారి నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి మాట్లాడారు. తిరిగి సొంతగూటికి చేరుకున్న వారిని ఆమె అభినందించారు. కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు కొలిశెట్టి బుచ్చిపాపయ్య, కొప్పుల జైపాల్‌రెడ్డి, ఉప్పుల జానకిరెడ్డి, ఎలక నరేందర్‌రెడ్డి, శంకర్, కోటేశ్వరరావు, బోస్, రషీద్, నరేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిక

మండలంలోని నేలమర్రికి చెందిన పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు నలబోలు సతీష్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం కోదాడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పద్మావతి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారిలో దొంతగాని లింగస్వామి, నలబోలు లింగారెడ్డి, రెణబోతు జానకిరెడ్డి, కొనుగంటి వెంకటరెడ్డి, అలుగుబెల్లి వెంకటరెడ్డి పాల్గొన్నారు.